REGD. No HNL 18 ESTD: 1930 4-5-1990 శుక్రవారం రు. 1.50 లు

జమీన్‌రైతు

అన్ని కంపెనీలవి, అన్ని మోడల్స్ వి.సి.ఆర్ & వి.సి.పి.లు
రిపేరు చేసి ఇవ్వబడును.
ఎలక్ట్రానిక్స్ ఇంజనీర్
c/o. బాబు & బాబు
కొన్నలగడ్డవారివీధి_నెల్లూరు. ఫోన్ : 8649.

సంపుటి: 61 సంచిక 18 స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు • • మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి సంపాదకుడు : నెల్లూరు శైలేంద్రప్రసాద్

చెన్నా పైదాడికి భలే ఛాన్సు దొరికింది!

ముఖ్యమంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి గర్జైకి తెచ్చిన ఎమ్మెల్యేలు అసమ్మతికుంపటి రాజేశారు. ఇంతకాలం డాక్టర్ వై. ఎస్ రాజశేఖర్‌రెడ్డి ఒక్కరే పార్టీలోపలినుంచి చెన్నారెడ్డిగారిని విమర్శిస్తుండినారు. ఇప్పుడు డాక్టర్లిద్దరివల్ల విరసం, ఎమ్మెల్యేలకూ ప్రాకింది.

చెన్నారెడ్డిపై ఎమ్మెల్యేలకు మొదటి ఒక్కసారిగా దాన్ని రద్దుచేసే వ్యతిరేకత పెట్టుకుంటానే ఉద్దేశ్యంతో కుదింపువని పెట్టుకున్నారు. సి ఎల్ పి సమావేశంలో దీనిపై పెద్ద చర్చే జరిగింది కానీ అయన వినిపించుకోలేదు.

దీన్ని అవకాశంగా తీసుకొని 67 మంది ఎమ్మెల్యేలు అసెంబ్లీ ఆవరణం లోనే ఎదురురాడి జరిపారు. మూడాల జానకిరాం వంటి ఉద్రేకపడుదు, వైఎస్ వివేకానందరెడ్డి వంటి తీవ్రవాది ఈ దాడికి నాయకత్వం వహించడంతో మాటలు కొంచెం తోడుగానే పోయాయి. పనిలో పనిగా ఫిరాయింపుల చట్టం పైసైతం విరుద్ధ విమర్శనాస్త్రాలు సంధించారు.

ఇంకొకవక్క పార్లమెంట్ సభ్యుడు శ్రీ కాసు సాంబశివరావుకూడా చెన్నారెడ్డి విధానాలను ఎత్తిపొడిచారు. కాబోయే పిసిసి అధ్యక్షుడిగా, ఆయనా వ్యవహారంతో పొందడం ఇక్కడ గమనార్హం.

అసెంబ్లీలో తెలుగుదేశం దాడిని దాక చక్కంగా తిప్పికొట్టిన చెన్నారెడ్డి. ఇప్పుడు పార్టీలోపలం పుండు పెట్టినవారిని సముదాయించవలసివుంది. అందువల్లే ఆయన ఒకటి రెండురోజుల్లో మంత్రివర్గవిస్తరణ, కార్పొరేషనల నియామకం పూర్తిచేయ నున్నారని వినికిడి. మంత్రిత్వాలు ఆశి స్తుండే మైసూరారెడ్డిలాంటివారు చెన్నారెడ్డికి శ్రమలేకుండా అసమ్మతీయుల వోటివాగు డికి వర్తిబాగుడు చేస్తున్నారు

రాజీవ్‌గాంధీ తనకై లాను చెన్నారెడ్డికి వ్యతిరేకంగా ఏ చర్యా చేపట్టను కాని; ఇత రులు ఆ పని చేస్తుంటే చిద్విలాసంగా చూస్తుంటాడుకదా! అసమ్మతీయుల ధైర్యం అదే. పి సి సి అధ్యక్షుని నియామకంతో ఎవరి సత్తా ఎంతో తేలిపోతుంది.

• • •

ఒకపార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు శాసనమండలిలో తమకు బలం లేకుంటే రద్దు చేయనున్నారు మరోపార్టీ పెత్తనానికి వచ్చి శాసనమండలి పెట్టమన్నది. ఇలా పార్టీ పెత్తనం మారినప్పుడల్లా శాసన మండలి గతి ఇంతేనా అనే మీమాంస బయలుదేరింది. చాలా రాష్ట్రాలలో శాసన

—కొరవ 8 వ పేజీలో

రాజధాని రాజకీయాలు

జనార్ధనరెడ్డి రాజీనామా చేస్తానన్నాడా?

మంచి గుర్రుగానే వుంది. మంత్రిత్వాల విషయంలో ఆశాభంగంపొందినవారందరూ ససేమిరా అంటూనే వుండినారు. అయితే, చెన్నారెడ్డికి ఇప్పట్లో వ్యతిరేకం చేసే ఉద్దేశ్యం రాజీవ్‌గాంధీకి లేదని స్పష్టం కావడంతో ఎవరూ బయటపడలేదు.

అసమ్మతి రేషన్‌కార్డుల కుదింపు వారికి కలిసొచ్చే అవకాశం కల్పించింది. విధాన పరంగా పబ్లిక్‌డిస్ట్రిబ్యూషన్ కొనసాగింపు చెన్నారెడ్డికి ఏ మాత్రం ఇష్టం లేదు. కాని,

రాష్ట్రవ్యవసాయమంత్రి శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి మంత్రిపదవికి రాజీనామాచేస్తానని చెప్పినట్లు రాజధానిలో పెద్ద వదంతిగా వుంది. పంచాయతీరాజ్ సంస్థలకు పార్టీ ఫిరాయింపు నిరోధం వర్తించకుండా చట్టం చేయాలని ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి తలపెట్టిన ప్రతిపాదనకు నిరసనగా పదవినుంచి వైదొలగుతానని ఆయన తన సన్నిహితులతో చెప్పాడట.

జనార్ధనరెడ్డికి, చెన్నారెడ్డికి సఖ్యాలం దాదా లేవన్నసంగతి అందరికీ తెలుసు. 1978 లో వీరిద్దరూ అప్తమిత్రులు. ప్రభుత్వస్థాయిలో ఏనిర్ణయమైనా కలిసే చేసేవారు. పిసిసి అధ్యక్షత మార్పులో పొరపొచ్చాలు ఏర్పడ్డాయి; లెజిస్లేచర్ పార్టీ నాయకత్వం విషయంలో అవి పెరిగి పెద్దవైనాయి. ఢిల్లీ పెద్దల జోక్యంతో మంత్రివర్గంలో సహచర్యం తప్పలేదు. కాని, ఇద్దరివర్గాల మానసికంగా ఏదో అల్లనేవుంది రాజీయత్నాలు జరగక పోలేదుకాని, భవిష్యత్ రాజకీయావసరాలు ఆ ప్రయత్నాలను పొసగనివ్వలేదు. పెద్దల బలవంతంతో ఇష్టంలేని పెళ్ళికి తలవొగ్గిన మొగుడు పెళ్ళాంమాదిరి ఎద ముఖం పెడముఖంగా కాపురం చేస్తున్నారు.

జనార్ధనరెడ్డి పదహారణాల కాంగ్రెస్ భక్తుడు. కష్టనష్టాలెన్నివచ్చినా, అవమానాలు జరిగినా పార్టీ వదలని విశ్వాసపాత్రుడు. పార్టీ బాగుపడుతుందన్నిస్తే ఎంతటి బాధనూ మనసులో దిగమ్రింగు

—కొరవ 8 వ పేజీలో

చిరునామాలో చిరు మార్పు

పాత అడ్రసు	క్రొత్త అడ్రసు
డా॥ జె. పి. రెడ్డి MBBS FSI NEW DELHI	డా॥ జె. పి. రెడ్డి ఎం.బి.బి.ఎస్. ఎఫ్.ఎస్.ఐ. న్యూఢిల్లీ
చర్మ మరియు సుఖవ్యాధుల క్లినిక్	చర్మ మరియు సుఖవ్యాధుల క్లినిక్
మాగతోట	మాగతోట

4 నెలల్లో 4 కోట్లు స్వాహా

ఈ దోపిడీకోసమా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది?

నేను ఒక గానవ సభ్యుడ్ని. అయినా పేపరెవ్వరిది అనవసరమైన కాంగ్రెస్ (ఐ) పార్టీకి విస్తృతమైన ప్రచారం ఇస్తున్నాడ్ని. కాని వాస్తవాలు తెలిసి ఈ పార్టీలో చేరుగలేదు మంత్రివర్గంలో వాళ్ళలేదు. కాని కాంగ్రె (ఐ)కష్టకాలంలో మాత్రమే కాదాపడుకొనేవాడిని. కాని ఈ పార్టీలో చలవారితుడనే విషయం నాకు తెలుసు. ఆ ఆధారంతోనే వ్రాస్తున్నాను, పోరుస్తున్నాను.

కాంగ్రెస్ (ఐ) పార్టీకి అమ్మలాంటి వ్యక్తిని "రంభ" అని సంబోధించిన వ్యక్తిని (వ్యక్తి) పార్టీలో చేరనందుకు పోరుస్తున్నాను కాంగ్రెస్ (ఐ) అధినాయకురాలి నేతృత్వంలో కాంగ్రెస్ కార్యకర్తలచే శ్రీనివాస కుమార్ కోన్ గారిని హత్యచేసి అన్యాయంగా చంపిన వ్యక్తి ముఖ్యమంత్రి అయినందుకు నేను పోరుస్తున్నాను.

ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికలు జరిగిన 4 నెలల్లోపే 4 కోట్లు సంపాదించి వుంటారని ఒక సీనియర్ కార్యకర్తగా మిగిలి, పదవి ఆశగలేక పోవడంతో ప్రతిఫలిస్తున్న యువకుడు ఆవేదన వెలిబుచ్చాక ఈ పత్రికం వ్రాస్తున్నాను.

ఒక మంత్రిగారి కుమారుడు. 20 స్పీకర్ పోస్టుకంటే అనాధరంగుంటుందని ఒక లక్షరూపాయలు గుంటి (పోస్టుకి ర వేలు) ఉద్యోగాలిచ్చిన సంఘటన తెలిసాక కాంగ్రెస్ (ఐ) పాలన ఎందుకొచ్చిందని బాధ పడుతున్నాను ఆవేశంతో వ్రాస్తున్నాను. ఈ పార్టీ ఈ రాష్ట్రంలో పోయి, అలాంటి దౌర్భాగ్యులు లేనిరోజు రావాలని కోరుకొంటున్నాను.

హైదరాబాద్‌లో రోడ్లపనికోసం. కొంతమంది కాంగ్రెస్ (ఐ) సానుభూతిపరులైన కాంట్రాక్టర్లు పోయి కలిసే అవ్వాయని కలవనన్నారట ఆ అబ్బాయి సిటీనుంచి మాయతి కాదులోవిద్యాకళిగారట. అందరూకలసినకలక్షణం ఇమ్మన్నారంట. అనుకుంటారు.

ఆఖ్ గర్జన కూర్చుని కుమారుడు కాలంలో హుర్యంటున్నారు. ఇలాంటి వాడు కాంగ్రెస్; పీడు మంత్రులు, పిరికోసం పిల్చి కార్యకర్తలు 7 సంవత్సరాలు తపనపడ్డారు. పోరుబాటలోకు.

ఈ జిల్లాలోని (నెల్లూరు) కాంగ్రెస్ యవ జిల్లాధికారులకు తెలియజేస్తున్నాను. అన్యాయాన్ని చూస్తూ తాపడున్న ప్రతి వ్యక్తి అవుతారే. ఎదిరించండి. గుండె నిబ్బరం తెచ్చుకోండి. మనకు పదవులు కాదు కావలసినవి అనేకమంది మహాత్ములు, మహాపురుషులు, మహానాయకులు రక్తతర్పణంచేసిసారి చని స్వాతంత్ర్యం; అనేక మంది బలై నిలబెట్టిన రాజ్యం, రక్తం చిందించకుండా కాపాడిన కాంగ్రెస్‌పార్టీ- రక్షణకు, రక్షణకు సిలబడాల్సిన సమయం ఆసన్నమైంది.

ముఖ్య పార్టీలో ఉటుంది. బ్రోకర్స్‌ని, రిటర్స్‌ని, డాఫర్స్‌ని, రరిమిళిద్ది.

—కొరవ 8వ పేజీలో

ఒక నెల్లూరు ఎమ్మెల్యే ఆవేదన!

రంచుకొన్నాను. కాంగ్రెస్(ఐ) పార్టీని ప్రోకర్స్ పార్టీ అన్న వ్యక్తికి, కాంగ్రె. (ఐ) పాలనలో అనేక పరువులిస్తానందుకు వంతిస్తున్నాను. కాంగ్రెస్ (ఐ) కార్యకర్తలను ఎన్నోవారంలకు గురైనిన వ్యక్తి ఈ రోజు పెత్రనం చెలాయించడం చూసి ఆశ్చర్యపోయాన్నాను. కాంగ్రెస్ కోసం అంకితమై అనేక కష్టాలను, అవమానాలను భరించి ఇంకా కాంగ్రెస్ అనే పదానికి పూరతి ఇస్తున్న వ్యక్తిని చూసి. నేను గుండెనిబ్బరం చేసుకొని ఈ పార్టీలో వున్నాను.

సిగ్గు ఎగ్గులేక పదవులు వెంగలెరు తున్నవారు కాంగ్రెస్ (ఐ) భవిష్యత్తుపై పెత్తనం చలాయించాలని, దానిపరిపుష్టిపర్చాలని, పోరుపెట్టాలని చేసే ప్రయత్నాలకు నేను దిగ్భ్రాంతి చెందుతున్నాను.

రాష్ట్ర మంత్రి అయిన ఒక వ్యక్తి

మద్యానికి నుండి గ్యాస్ట్రోస్టోమీ ఎన్టిరాలజిస్టురాక

డా॥వి.వి.ఎస్. ప్రసాద్ M.D. (Gen), D.M. (Gastro)

జీర్ణకోశము, ప్రేగులు, మరియు లివరు వ్యాధుల స్పెషలిస్టు

1-6-90 వరి అదివారం ప్రతిని మొదటి మరియు మూడవ ఆదివారములలో నెల్లూరు వర్తిరుడు. గ్యాస్ట్రోస్కోపి ఆ ఎ బరు పరీక్షలకి కడుపులో పూర పుండు, క్యాన్సరు, వంటి రోగములు నిర్ధారణ చేసెదరు (ఈ పరీక్షకు ఖాళీ కడుపుతో రావలెను) సంప్రదించండి:

సింధూర నర్సింగ్ హోమ్

దర్గామిట్ట, నెల్లూరు. ఫోన్ : 2045

ECTV

ఈసీ కలర్ టీవీ డీలర్లకు ప్రత్యేక ధరలు

ఆకర్షణీయమైన రంగులతో ఎక్కువకాలం మన్నికగా ఉండే

అధునాతన సెట్ & ప్రత్యేక కలర్

గాయత్రి ఎలక్ట్రానిక్స్

(FULLY EQUIPPED SERVICE CENTRE)

K/దర్గా, ట్రంకురోడ్, ఫోన్: 6275

(కంపెనీవారి ప్రత్యేక ఏర్పాటుతో సెల్ఫోన్లు)

ప్రభుత్వాధికారులకు మంచిదా పద్ధతిలో లంచించను

సణుగుడు

★ కార్యకర్తల కడుపు ఇంతరంపే ఎక్కువగా మండుతున్నది!

★ రాజకీయవాదుల శాసనాలు పోలీసులకు శిరోధార్యమా!

ఈ పిర్తిక ప్రశ్నకానే వున్న వ్యాసం- నెల్లూరు జిల్లాకు చెందిన ఒక కాంగ్రెస్ ఎమ్మెల్యే వ్రాసింది చేత్రికారు, అయనెవరై దీన్నవ్యంగాచెప్పుకున్నపటికి; పెరుచెప్పడానికి అయన ఇష్టపడకపోవడం వల్లా, మేమూ ప్రయత్నించడం లేదు అ వ్యాసం మొత్తంఅయనదే; అందులో ఒక్కఅక్షరం మార్చలేదు, ఒక్క పదం చేర్చలేదు. జిల్లాలో కాంగ్రెస్‌పార్టీ వరుసున్నతీరుపట్ల కాంగ్రెస్ కార్యకర్తలలో రగులుతున్న ఆవేదనకు ఆక్షరరూపంఅది. ఒకఎమ్మెల్యే గానే అయనంత ఆవేదనతో మమిలివో తుంటే, ఇక సాధారణ కార్యకర్తలు ఎంత తీవ్రంగా మధనపడుతున్నారో చెప్పనే అవసరం లేదు. ఎన్నిరోజులిలాగానో మన సుతో దాచుకున్న బాధను ఆశువుకోలేక అయన ఆవేశంతో కాగితంపై దాంతి చేసుకున్నారు; ఆ ఆవేశాంతుడా దొరకక సామాన్యకార్యకర్తలు తమలోని బాధవ్యథ దినీ గరళంవలె మ్రింగి మౌనంగా వుంటున్నాడు.

కాంగ్రెస్‌వల్ల ఆలిమానం, మమకారం వున్నవారంతా మనసుపెట్టి ఆలోచించవలసిన విషయమిది; హైదరాబాద్‌లో వుండే నాయకులకు జిల్లాలో కార్యకర్తల అంతరంగం తెలియదు; ఆవేదన అర్థంకాదు. కార్యకర్తలే మౌనం పీడి, పార్టీలోకి దురాక్రమించిన పిండారీలపై యుద్ధం ప్రకటించగల్గితే తప్ప-పార్టీకి మోక్షం వుండదు.

* * *

పోలీసులకు రాజకీయవాదులకు దగ్గరి రుట్టరికం; అదేమీ కొత్తగా నేనుకనిపెట్టిన

డోలేంద్ర

విషయంకాదు. ఒకడులేకుంటే ఒకడు బ్రతకలేడు. వీరి ట్రాన్స్‌ఫర్లు, ప్రమోషన్లకు వారి సిపార్సుకావాలి; వారి అనుగ్రహాలకోసం వెదవమనలను చూపించాలట్లు పోయే సర్కులం పీరిలోవుందాలి! అయితే అపరిమితమైన రాజకీయ చైతన్యంకల్గిన నెల్లూరువుంటి టౌన్‌లోను పోలీసులు తామురేసే ప్రతివినికి రాజకీయవాదుల అనుమతి తీసుకోవడం; ప్రజలను విస్మరించి ఎమ్మెల్యేలు, మంత్రుల ఆజ్ఞకోసం

—కొరవ8వ పేజీలో

అసెంబ్లీలో జరిగేదేమిటో తెలుసుకునే హక్కు వుండాలి!

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ముగిశాయి గదా. పర్యాటకం యీసారి శాసనసభను గురించి ఎక్కువగా తెలుసుకునే అవకాశం కలిగింది రేడియోకు తోడు దూరదర్శన్ కూడా రోజూ శాసనసభ కార్యకలాపాల సమీక్ష చేసింది. అయితే పత్రికలలో, రేడియో, టి.వి.లలో రాహుగనిని రాలా వున్నాయని జనానికి అర్థమైంది. అవి రాష్ట్ర ప్రభుత్వ రహస్యాలైతే, ఎవరేమీ అనుకోదు కాని అనగూడని మాటలు, నర్మగర్భితంగం సిగ్గుపడేవిలుకులు, తిట్లు, దూషణలు కావడాలు ఎన్నో అసెంబ్లీలో స్వైరవిహారం చేశాయి. ఆలా జరిగినప్పుడు, వాటిని రికార్డులనుండి తొంగిస్తున్నట్లు స్పీకర్ ఆజ్ఞాపిస్తుండేవాడు. అటువంటి సంఘటన జరగనిరోజులేదు.

పార్లమెంటరీ సాంప్రదాయానికి విరుద్ధంగా మన ప్రతినిధులు మాట్లాడుతున్నారని ఓటర్లకు తెలుస్తూనేవుంది!

అసెంబ్లీ సమావేశాల్లో ఏమి జరుగుతున్నదో తెలుసుకునేహక్కు ఓటర్లకు వుంది. ప్రజాస్వామ్యంలో సార్వభౌములు ప్రజలే. రోజూ పరిపాలనలో పాల్గొనలేకనుక, ప్రతినిధుల్ని ఎన్నుకొని పంపిస్తారు. అంతేగాని తిట్టుకొని, కొట్టుకొని, ఇష్టంవచ్చినట్లు ప్రవర్తించమని ప్రజలు వారిని ఎంపికచేయలేదు. కాన్ని హక్కుంటేపట్ల వ్యక్తిస్వాతంత్ర్యాలు ఆధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నాడు. ప్రజలు ఏ ప్రతినిధి ఎట్లా ప్రవర్తిస్తున్నాడో, మాట్లాడుతున్నాడో తెలిస్తే, తనసారి ఓట్లు వేసేటప్పుడు, జాగ్రత్తగా విచక్షణతో ఓటువేస్తారు.

మన అసెంబ్లీలో జరిగేదంతా ఎలాగూ రికార్డు అవుతున్నది అదికాక ప్రవర్తించిన దానిని రికార్డుకూడా చేయాలి రేడియో టివిలో అవసరమైతే మరో ఛానల్ పెట్టడమైనా

—కొరవ 8వ పేజీలో

వీరవసంత ఇప్పుడేమి చేస్తున్నాడు!

వీరవసంత పేరు విన్నారందరూ తెలుగు దేశంలో మంత్రిగావుంటూ, అయ్యప్ప భక్తుడుగా పేరొందిన. దక్షిణేశ్ వెళ్ళివచ్చి, తెలుగునాడులో పాల్గొన్న వసంత వాగీశ్వరరావు ఇప్పుడేమిచేస్తున్నట్లు అప్పుడప్పుడూ అయా ఆశ్రమాలకు వెళ్ళివస్తున్నా, స్వామిల్ని సేవిస్తున్నా, బయలోక సౌఖ్యంను విస్మరించలేదు. ఓడిపోయినా ఇకా ఎం. ఎల్. ఎ. క్వార్టర్ (ఎర్రమంజిల్) లోనే వుంటున్న వీరవసంత బంజారాహిల్స్‌లో కాలాగాడ్, వై. యస్ రాజశేఖరరెడ్డి యింటికు దగ్గరగా గృహ నిర్మాణం పూర్తిచేస్తున్నాడు.

తెలుగుదేశం నాయకుడు వారా చంద్రబాబు నాయుడు కూడా జూబ్లీ హిల్స్‌లో ఒక యిల్లు నిర్మిస్తున్నాడు. పర్సనల్ అయిన కార్యకలాపాలకోసం ఎ. పి. ఆర్. నిర్మించిన అర్థంకోలలో వుంటున్నాడు.

—కొరవ 8 పేజీలో

హైదరాబాదు వార్తలు, విశేషాలు

జమీన్‌రైతు

కల నిజమైంది

విశాఖ ఉక్కుఫ్యాక్టరీని ప్రధానమంత్రి శ్రీ విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ జాతికి అంకితం చేశారు. మూడుదశాబ్దాల క్రితంనుంచి ఆంధ్రులు కన్న కలలు ఈనాటికి నిజమైనాయి. తెలుగునేలపైన ఇకనుంచి దేశానికి వృద్ధికి కీలకమైన ఉక్కు ఉత్పత్తి జరుగుతుంది.

1960 లోనే విశాఖ ఉక్కుఫ్యాక్టరీ తలంపు కల్గింది. కొత్త ఉక్కు కర్మాగారం నిర్మాణానికి సముద్రతీర ప్రాంతమైన విశాఖ పట్టణం అన్నివిధాలా అనుకూలమైనదని ఆనాడే నిపుణులు తేల్చి చెప్పారు. కానీ ఆనాటి కేంద్రప్రభుత్వం ఈ ప్రతిపాదనకు సుముఖత వ్యక్తంచేయలేదు. దానిపై ఆ ధ్రుదృష్ట ప్రతివాదనా ఆవేశంతో, ఆగ్రహంతో గర్జించారు. విశాఖఉక్కు ఆంధ్రుల హక్కు అన్న నినాదం తెలుగునేల నాలుగుచెరగులా ప్రతిధ్వనించింది. ఆ ధ్వని ప్రకంపనాలు ఢిల్లీపీఠందాక వ్యాపించాయి; తెన్నేటి విశ్వనాథం నాయకత్వంలో ఉధృతమైన ప్రజాందోళన సాగింది: పోలీసు తూటాలకు దాదాపు ఎందరో యువకులు నేలకొరిగారు. వారి రుధిర తర్పణంతో తెలుగుతల్లి పులకించిపోయింది. కేంద్రం దిగిరాక తప్పలేదు.

1970 ఏప్రిల్ 17 తేది ఆనాటి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ విశాఖ ఉక్కుఫ్యాక్టరీ మంజూరుచేస్తున్నట్లు ప్రకటించారు. ఆంధ్రదేశమంతటా ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. 1971 జనవరిలో ఇందిరాగాంధీయే స్వయంగావచ్చి ఆంధ్రుల కలలకు ప్రతిరూపమైన ఉక్కుఫ్యాక్టరీకి శంకుస్థాపన చేశారు.

అయితే కర్మాగారం కష్టాలు అంతటితో తీరలేదు. శంకుస్థాపనతర్వాత ఎనిమిదేళ్ళపాటు ఆ పునాదిరాయి సమాధిరాయి చందంగా పడివుంది. ఉడుకునెత్తురు చల్లారడంతో తిరిగి ఆందోళన తలపెట్టినవారులేరు; పైలాటలోనే ఫ్యాక్టరీ సరిఅనుకునేదశలో 1979 లో జనతా ప్రభుత్వం రష్యా సాంకేతిక సహాయ ఒప్పందం చేసుకున్నది; మోడువారిన ఆశలు మళ్ళీ చిగురించాయి. మరొక మూడేళ్ళపాటు నిర్మాణం నత్తనడకన సాగింది. ఫ్యాక్టరీ సామర్థ్యం తగ్గించడానికి ఢిల్లీలో కుట్రలు జరిగాయి. ఫలితంగా 1984 నాటికి 2256 కోట్లు పెట్టుబడితో మొదటిదశ పూర్తి కావలసిందికాస్తా 1988 వరకు 200 కోట్లుకూడా ఖర్చుకాలేదు. ఈలోగా ధరలుపెరిగి పెట్టుబడి అంచనా రెండింతలైంది. ఈ రోజు అది నాలుగింతలకు - 8830 కోట్లకు పెరిగింది. మధ్యలో కొందరు ప్రబుద్ధులు ఇంతడబ్బు పెట్టలేముకాబట్టి, నిర్మాణం సగంలో నిలిపేస్తామన్నారు!

ఇట్లా ఆశా నిరాశలమధ్య రెండు దశాబ్దాలపాటు—1970 నుంచి 1990 ఊగిసలాడిన ఈ భారీ కర్మాగారం, నేటికి ప్రథమదశ పూర్తి చేసుకున్నది. మరొక 3, 4 ఏళ్ళలో రెండవదశకూడా పూర్తయితే దేశంలోకెల్లా అతిపెద్ద ఉక్కు ఫ్యాక్టరీగా చరిత్రలో నిల్చిపోతుంది.

ప్రతిఆంధ్రుడూ ఆనందంతో పులకితాంతుడు కావలసిన మహోత్సవమిది. ఉక్కు కర్మాగారమనేది పారిశ్రామికీకరణకు చిహ్నం. ఆ ఫ్యాక్టరీ ఒక్కటే యాభై, అరవైవేల మందికి ఉద్యోగావకాశాలు కల్పిస్తుంది; దానికి అనుబంధంగా మరెన్నో పరిశ్రమలువచ్చి ఉపాధి అవకాశాలుకల్గే అవకాశం ఏర్పడుతుంది.

అయితే ఇంతపెద్ద పరిశ్రమ వచ్చిందన్న సంతోషం ఒకప్రక్కవున్నా, రక్తతర్పణంచేసి సాధించుకున్న ఫలితం అందడంలేదన్న అసంతృప్తి స్థానికులలో ప్రబలంగావుంది. ఉద్యోగాలకల్పనలో, ఇతర ప్రయోజనాల విషయంలో ఆంధ్రులపట్ల చిన్నచూపుచూస్తున్నారన్న ఆరోపణవుంది. ప్రాజెక్టునిర్వాహకాధికారులు ఉత్తరభారతీయులు కావడంతో, వారి అభిమాన దురభిమానాలకనుగుణంగా ఉద్యోగ నియామకాలు జరుగుతున్నాయి. ఆంధ్రులకు ప్రాధాన్యతలేకుండాపోయింది.

ఫ్యాక్టరీ నిర్మాణంకోసం తమపొలాలు, ఇళ్లు ఖాళీచేసి బయటకు వచ్చిన నిర్వాసితులకు తగిన న్యాయం జరగడంలేదన్న ఆరోపణకూడావుంది. ఇది చాలా అన్యాయమైన విషయం. జాతి నిర్మాణంకోసం, తమ స్వంత ప్రయోజనాలు త్యాగంచేసిన వారిని విస్మరించడం తగనిపని! వారికి చేసిన హామీలను నెరవేర్చడం ప్రభుత్వ ధర్మం.

కనీసం ఇప్పటికైనా ఆంధ్రుల కలలపంట అయిన ఈ కర్మాగారంలో తెలుగువారికి నిజమైన గౌరవం లభించేట్లు చూడడానికి పార్లమెంట్‌సభ్యులు ప్రయత్నించాలి. రాష్ట్రప్రభుత్వమూ కేంద్రంపై ఒత్తిడి తేవాలి! ఫ్యాక్టరీ రెండవదశ నిర్మాణాన్ని త్వరితంచేయాలి!

జమీన్‌రైతు

3-5-1940

16 పేజీలు అణా

మందసా కాల్పులు

మందసా జమీందారీలో గతనెల 1వ తేది జరిగినకాల్పులగూర్చిన్నీ తదనంతరము జరిగిన పోలీసుల నిరంకుశ కార్యములగూర్చిన్నీ ఇంకదానివెంట వార్తలొచ్చి అనేకములుగా వస్తున్నవి. ఇప్పటి మరణములను విచారించుటకై ప్రభుత్వము అనధికారులతో కూడుకొనిన ఉపసంఘమును నియమించినచో ఎంతో బాగుండేది. ప్రభుత్వం ఇంతవరకూ ఆమాట అనుకోలేదు. ఆంధ్ర రాష్ట్రరైతు సంఘమువారును, ఆంధ్రా కాంగ్రేసు సంఘమువారును ఇచ్చటి స్థితిగతులు విచారించుటకై వేరొక ఉపసంఘమునియమించారు. దీనివెంటనే విచారణకు పూనారి మద్రాసు శాసనసభ్యులు, కార్మికనాయకులగు కళువాకర సుబ్బారావు, గౌతులచ్చన్నగార్ల ప్రకటనం వలననే మనకు కాల్పుల పూర్వాపరసంబంధాలు, అచ్చటి రైతులకు జరుగుచున్న అన్యాయములు బాగా తెలియుచున్నవి. త్వరలోనే ఉపసంఘం ప్రజలకు భీతిపోవునట్లును, నష్టపడిన కుటుంబములకు పరిహారము వచ్చునట్లును, యాచనలసిన కార్యాల రాష్ట్రీయ ప్రభుత్వముపైనున్నది గాన తగిన చర్య తీసుకొనవలెనని కోర్తాము.

నెల్లూరు వార్తలు

జిల్లా డాక్టరు

జిల్లా డాక్టరుగా వుండిన ఆర్ గణపతయ్యగారు ఏప్రెలు ఆఖరులో ఉద్యోగంనుండి విరమించుకొనిరి. వీరు పెద్దమనిషి మిక్కిలి అనుభవశాలి. సర్జనుగా గొప్ప పేరు పొందినవాడు. వీరిని వదలడానికి మా నెల్లూరు వప్పుకోలేదు.

వడగండ్ల వాన

గత 28 తేది సాయంత్రం నెల్లూరులో వడగండ్లవాన, మంచిగాలి కొట్టినది. చాలచెట్ల కొమ్మలు విరిగినవి. 3వ కారుపైన విద్యుత్పోట్లతో వున్నది నష్టపడింది. గడ్డం వెంకట్రామరెడ్డిగారి అరటితోట సర్వనాశనమైనది. 2 వేల రూపాయల నష్టం. కొన్నిఇండ్లమీది పెంకులు ఎగిరిపడి కోర్టు లా వడగండ్లతో నిండిపోయింది.

మేడే ఉత్సవం

మే దినోత్సవం 1 తేది నెల్లూరు పట్టణంలో జరిగింది. సాయంత్రం సభకు అధ్యక్షుడు శ్రీ ప్రేమ్ నరసింహాంతం బ్రహ్మయ్యంగారలు మాట్లాడారు.

కత్తికి జుల్మానా

నూనెలో నెయ్యి కల్తీ చేసారని కోసం విలాస్‌కు రూ 75 జుల్మానా. సీసాలో పొడ కలిపి వుదని కార్లి నేసమ్మకు రు 75 లు నెల్లూరు సబ్ మేజిస్ట్రేటు జుల్మానా విధించిరి.

50 ఏళ్ల క్రితం ఈ వారం

నెల్లూరు ముచ్చట్లు

సైదాపురం S. I.

మహా బెదిరిస్తున్నాడని ఏమేమో వ్రాస్తారు. ఒక విలేఖరి జైను పోలీసు రాహాందే వెంటేయలేదు.

ఓ పెద్దమనిషీ! అది నిజమైతే డి. ఎస్. పి. తో చెప్పవయ్యా ఆయన శ్రద్ధగా విచారిస్తారు.

జిల్లాబోర్డు మీటింగు 8 తేది

జిల్లాబోర్డుమీటింగు 8 తేది మధ్యాహ్నం ఉదయం స్పెషల్ మీటింగ్. 50 మంది సత్యాగ్రహపట్టికలో చేర్రాలు చేస్తారా లేదా అని అడగవయ్యా పెదమాళ్ల నాయుడుగారూ!

వైద్యవృత్తిని న్యూనత పరచవద్దు!

డాక్టర్లు రోగులను కోసిడి చేస్తున్నారన్న మీ వార్త (ఏప్రెల్, 20) చదివి చాలా బాధిల్లింది. అన్నిరంగాలలో, దిగజారుతున్న నైతికవిలువలతో పోలిస్తే వైద్యవృత్తి దానికతీతంకాదేమో! వృత్తిరీత్యా వైద్యవృత్తినెందుకున్నా, ప్రైవేటురీత్యా సామాజిక బలహీనతలకు వైద్యులుకూడా ప్రలోభపడటం, అసామాన్యం కాదేమో.

నానాగడ్డికరచి, అక్రమార్జనద్వారానో సక్రమార్జనద్వారానో నాలుగు కాసులు గడించినవాడే సమర్థుడనే ముద్రవేసి కలికితురాయిపెట్టే ఈ సమాజ ప్రవృత్తి మారనన్నాళ్ళు, ఈ అవినీతికి అడ్డుకట్టవెయ్యడం సాధ్యపడదు.

'నైతిక పునరుద్ధరణ' అనేది కేవలం వ్యక్తిగతం. చట్టాలద్వారా, శాసనాలద్వారా నైతిక విలువల్ని కాపాడడం అనేది దుర్లభం. ఏకంగానికి సంబంధిత వ్యక్తులైనా వారికి వారే, చిత్తశుద్ధితో ప్రవర్తించిననాడే, సమాజంలో మార్పు సాధ్యమౌతుంది.

మీరు చెప్పిన విషయాల్లో కొంతవరకు నిజాలున్నా, కొంత అతిశయోక్తివుందని పిస్తుంది. ఆపరేషన్ థియేటర్లోకి తీసుకెళ్లి, ఆపరేషన్ చేయకుండా, ధనార్జన చేయాలనే పైశాచిక ప్రవృత్తికలిగిన, వైద్యులు; మా అసోసియేషన్లో లేరని, ఘంటాపథంగా చెప్పగలం.

అవినీతికి పాల్పడేవారిని, నిలదీసి అడగగలిగేస్థాయికి మన సమాజం ఎదగగలిగినరోజు మనందరికీ హర్షనీయం. ఆరోజుకొరకు మనం ఎదురుచూస్తాం; సమిష్టిగా కృషిచేస్తాం.

నెల్లూరు—డా॥ పూండ్ల శ్రీనివాసులురెడ్డి, కార్యదర్శి, ఇండియన్ మెడికల్ అసోసియేషన్

నేత్ర దానానికి 'కోకిల' అపకారం

కోకిల చిత్రం, ప్రజలలో నేత్రదానం పట్ల పలు దురభిప్రాయాలు భయ సందేహాలు కల్గించేదిగావుంది. ఆ ఉద్యమ పవిత్రతను పాడుచేస్తున్నది. ఈ చిత్రంలో హత్యగావించబడిన ఒక వ్యక్తి కళ్ళను వేరొకరికి అమరుస్తారు. అకళ్ళు అమర్చిన చూసిన తుపాకి కాల్పుల భీతావహదృశ్యమే కన్పడుతుంటుంది ఇది అసంభవమైన విషయం, వ్యాపారం కోసం, నీతిని గాలికి వదలి, శాస్త్రాన్ని ఉద్దేశపూర్వకంగా, తప్పుగావాడుకోవడం తప్ప ఇది వేరుకాదు.

దీనిలోని అశాస్త్రీయ అంధకారాంశను గుడ్డిగానమ్మే అమాయక ప్రజలు ఎందరో వున్నారు. అట్లాగమ్మి, కళ్ళ అమరిక వల్ల జ్ఞాపకాలుబదిలీ అవుతాయా అని మమ్మల్ని అడుగుతున్నారుకూడా! నేత్రదానఉద్యమానికి ఇంతకంటే అపకారం వేరొకటివుండదు.

అంధకారంలో అలమటిస్తున్న వేలాది లక్షలాది అంధుల జీవితాలకు వెలుగు నివ్వడంకోసం, మహత్తర ఆశయంతో, ఎన్నో కష్టనష్టాలకు గురై పనిచేస్తున్న నేత్రదాన ఉద్యమ కార్యకర్తలు, ఈ సినిమాతో సంబంధంవున్న ప్రతివారినీ నేరస్థులుగా చూస్తున్నారు. సమాజంపట్ల కనీస నైతికబాధ్యతలేని ఇటువంటిచిత్ర హీనులను ప్రతిఒక్కరూ నిరసించాలని, కోకిలచిత్రాన్ని బహిష్కరించాలని ప్రజలకు విజ్ఞప్తిచేస్తున్నాము.

నెల్లూరు—తిక్కవరపు సుకుమారరెడ్డి, కార్యదర్శి, నెల్లూరు ఐ డోనార్స్ అసోసియేషన్

Apollo English School
Opp. Nippo, Savithri Nagar, Nellore-4
C. B. S. E. Syllabus
Hostel Facilities Available
Transportation Facilities Available
N. A. RAJAN-Correspondent
Wanted Lady Teachers & Ayammas

డా॥ యం. మోహనరాజు
M. S., M. Ch., (Uro)
మూత్ర పిండములు, మూత్ర అవయవములు
పురుష జననేంద్రియ అవయవ వ్యాధుల
శస్త్ర చికిత్స ఉన్నత వైద్య నిపుణులు (యురాలజిస్ట్)
16/1252, గాంధీనగర్, నెల్లూరు.
యురాలజీ క్లినిక్‌ను, ఇందిరాభవన్ ప్రక్కన
ఇంటి నుండి సెంట్రల్ కో-ఆపరేటివ్ బ్యాంకు
వెనుక వైపు సుబ్రహమణ్యంస్వామి మందిరమునకు
ఉత్తరము వైపున వీధిలోనికి మార్చబడినది.
గమనించండి.

అమెరికా స్కూళ్లలో మనపిల్లలకే ఫస్ట్‌మార్కులు!

[రోటరీ గవర్నర్ శ్రీ జె. వి. రెడ్డి ఇటీవల అమెరికా పర్యటించి వచ్చారు. ఆ దేశంపై ఆయన అభిప్రాయాలివి]

అమెరికా, ప్రధానంగా వలసదారుల దేశం. ప్రాథమికంగా ఆంగ్లోసాక్సన్ సంస్కృతి అక్కడ ప్రధానమైనప్పటికీ, వివిధజాతులు, సంస్కృతుల వైవిధ్యం అక్కడ కన్పిస్తుంటుంది. ఆఫ్రికా, ఆసియా, లాటిన్ అమెరికా ప్రాంతాలనుంచి వచ్చి అక్కడ స్థిరపడిన ప్రజలు తమ విశిష్ట జీవనరీతులను కాపాడుకొంటున్నారు. అయితే వారికుటుంబాలలోని రెండు, మూడు తరాల పిల్లలు మాత్రం అమెరికా జీవనరీతులకు అలవాటుపడి క్రమంగా అమెరికా జనజీవన ప్రవాహంలో కలిసిపోతున్నారు. పాతకాలం ప్రభావం, అత్యంత శక్తివంతమైన సమాచారసాధనాల ఫలితంగా యువతరం ఈ మార్పును ఆహ్వానిస్తున్నది. కొన్ని రాష్ట్రాలలో కేవలం మెక్సికన్లు, వలసదారులు మాత్రమే స్పెయిన్, స్పానిష్ వంటి భాషలు మాట్లాడుతున్నారు; వారి పిల్లలు ఇంగ్లీషును మాతృభాషగా పరిగణిస్తున్నారు. భాషలోనేకాక, ఇతర రీతులలో కూడా తరాల అంతరం స్పష్టంగా కన్పిస్తున్నది.

ఆసియా నుంచి వలసవచ్చినవారిలో జపాన్ దేశీయులు సర్వసులభంగా ఎదుగుతున్నారు. ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్ రంగాలలో అమెరికా వ్యాపారాభివృద్ధిని జపాన్ పారిశ్రామికవేత్తలు విచ్ఛిన్నం చేయడమే దీనికి కారణం. కాలిఫోర్నియా రోడ్లపై ప్రతి మూడు కార్లలోనూ రెండు జపాన్ తయారీవే కన్పిస్తున్నాయి. ప్రపంచమంతటిపైనా అమెరికన్ మార్కెట్లలోనూ జపాన్ ఎలక్ట్రానిక్స్ పరికరాలు అగ్రస్థానం ఆక్రమిస్తున్నాయి.

జపనీయులు వైకి పాశ్చాత్య నాగరికతా ప్రభావితులైనట్లు కన్పించినా, తమ జాతి విలువలు, సంస్కృతీసంప్రదాయాలను పదిలంగా కాపాడుకుంటున్నారు. వారిపిల్లలు ఇంటివద్ద జపనీస్ భాషే మాట్లాడుతున్నారు. వారికి అమెరికా సమాజంలో రాజకీయ పలుకుబడి క్రమంగా పెరుగుతున్నట్లు చెప్తున్నారు. చైనా, కొరియా దేశస్థులు బలీయమైన వ్యాపారులు. వీరు అక్కడ చాలాకాలం నుంచి, చాలా విస్తారమైన ప్రాంతంలో స్థిరపడివున్నారు. కొరియన్లు మాత్రం ఇటీవలే అమెరికా వచ్చినా, అత్యంత స్వల్పకాలంలో జపనీయుల తర్వాత సంపద పేర్చటంలో అంతటివారిగా అభివృద్ధి చెందారు. ఆటోమొబైల్ రంగంలోకూడా వారు ప్రవేశించారు. విదేశార్థిక సంపద, స్థితిగతులలో భారతీయులు కన్పడుతున్నారు. మనదేశంనుంచి పోయినవారిలో అధికశాతం సర్వీసు రంగంలో వున్నారు. కొద్దిమంది రియల్ ఎస్టేట్, రెస్టారెంట్ల వంటి వాటిలో సఫలీకృతులైనా; వైద్యం, ఉపాధ్యాయ వృత్తి, పరిశోధనారంగాలలోనే భారతీయులు ప్రాముఖ్యంగా కన్పడుతున్నది. వైద్యవృత్తిలో భారతీయులు అత్యున్నతశిఖరాలు చేరిపోయారు. అమెరికాలోని భారతీయ డాక్టర్ల జీవనశైలి అత్యంత రాజరికంగా వుంటున్నది. వివిధ వ్యాపారాలలో మిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టిన భారతీయ డాక్టర్లు కూడా చాలామంది వున్నారు.

అయితే ఆ సువర్ణావకాశానికి తెరపడినట్లే కన్పిస్తున్నది. వైద్యశాస్త్రంలో అమెరికా సమాజం స్వయం సమృద్ధిని సాధించింది. భారతీయ డాక్టర్లకు ఇదివరకంతటి అవకాశాలు ఇప్పుడు లభ్యం కావడంలేదు.

అమెరికాలో నివసించే భారతీయుల కుటుంబ జీవనసరళి గురించి ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం వుంది. పెక్కుమంది భారతీయ గృహిణులు ఇక్కడివలెనే అక్కడకూడా ఉద్యోగాలుచేయడం అలవాటు చేసుకోలేదు. అయితే, పదిపదిహేనేళ్ళ క్రితం అమెరికా వెళ్ళిన భారతీయ మహిళలు, ఆ సంస్కృతి, జీవనరీతులకు బాగా అలవాటు పడిపోయారు. వారిలో ఆత్మవిశ్వాసం, స్వతంత్ర నిర్ణయ సామర్థ్యం, వ్యక్తిత్వ వికాసం ప్రస్ఫుటంగా కన్పిస్తున్నాయి. తమకారు తామే నడపడం, తమ సామాను తామే కొని తెచ్చుకోవడం వారికి సర్వసాధారణ విషయమై పోయింది. కొందరు పార్ట్‌టైం ఉద్యోగాలుకూడా చేస్తున్నారు. ఇదివరకటి వలె ఇంటికి స్వంత వారికి దూరంగా వుంటున్నామన్న చింత కన్పించడంలేదు. పిల్లల పెంపకంలో వారు అమిత శ్రద్ధాసక్తులు ప్రదర్శిస్తున్నారు.

అమెరికా స్కూళ్ళు, కాలేజీలలో భారతీయ సంతతికిచెందిన విద్యార్థులు అసాధారణ విజయాలు సాధించడానికి, ఇంటిదగ్గర వారికి తమ తల్లిదండ్రుల నుంచి లభిస్తున్న ఆపేక్ష, ఆదరణలే కారణమవడం అతిశయోక్తికాదు. అమెరికా స్కూళ్ళలో మొదటి నాలుగైదు స్థానాలు ఆసియా దేశస్థుల పిల్లలవే అవుతుంటాయి. అమెరికా పిల్లలకు ఇంటిదగ్గర వీటివలె ఆదరణ, ఆప్యాయతలు లభించడంలేదు. అజాగ్రత్తలు వారిలో విపరీతమైన క్రీడలను తీసుకొస్తున్నది. ఈ ధోరణి ఎంత తీవ్రంగా వున్నదంటే, అమెరికా అధ్యక్షుడు బుష్, తమ జాతీయులు తమ పిల్లలపట్ల శ్రద్ధాసక్తులు కనపరచాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేసే స్థితి వచ్చింది.

అమెరికాలోని భారతీయులు కష్టజీవులని, తమ వృత్తి ఉద్యోగాలపట్ల నిబద్ధత, లక్ష్యం, కార్యదీక్ష గలవారని పేరు పొందారు. భారతదేశంలో కన్పించే అవాంఛనీయ ప్రవృత్తులు అక్కడి మన వారిలో మచ్చుకుకూడా లేవు. కాని, సమాజ...

—తరువాయి 9 వ పేజీలో

శ్రీ జె. వి. రెడ్డి
రోటరీ గవర్నర్

సివిల్ ఇంజనీర్లు & ఏజెంట్లుకావలెను

ఆంధ్ర, కర్నాటక, మద్రాసు రాష్ట్రములలో మేముచేయు పనులవద్ద పనిచేయుటకు సివిల్ ఇంజనీరింగ్ డిగ్రీ, డిప్లొమా హోల్డర్లు మరియు ఏజెంట్లు కావలెను.

సౌత్ ఈస్ట్ కన్స్‌ట్రక్షన్స్ కంపెనీ
ఇంజనీర్స్ & కాంట్రాక్టర్స్
17, జె. వి. ఆర్. మునిసిపల్ బిల్డింగ్స్
ట్రంక్‌రోడ్, నెల్లూరు ఫోన్ : 6074

LEARN KARATE-
SafeGuard yourself.

- Karate Master -
SENSEI
V. DEV ANAND
Karate Black Belt
3rd DAN (JAPAN)
JIU-JITSU Black Belt
2nd DAN (UK)

Member, International Martial Arts Federation, JAPAN

Contact : Secretary
C/o. Good Things, 16/266 Trunk Road
Near Ashoka Hotel, Nellore-1.

We offer affiliation to Black Belt Holders & Karate Clubs to open Karate Institutions

చరిత్రలో కలిసిపోయిన నెల్లూరు జిల్లాస్వాతంత్ర్య యోధులను కళ్లముందు సజీవంగా నిల్పే చారిత్రక గ్రంథం

ఫ్రీడంమూవ్‌మెంట్ ఇన్ ఇండియా

ఇది ఒక చిన్న అమూల్యమైన పరిశోధన గ్రంథం. రచయిత్రి శ్రీమతి యస్. గిరిజ ఆంధ్ర విశ్వవిద్యాలయములో చరిత్ర విభాగమున అధ్యాపకురాలుగా పనిచేసున్నారు; ఈ పరిశోధన గ్రంథమునకు విశ్వవిద్యాలయమువారు డాక్టరేటు డిగ్రి 1985 సం॥లో యిచ్చినారు.

''ఇండియాలో స్వరాజ్య ఉద్యమము'' అని గ్రంథమునకు పేరు. కాని ఎక్కువ భాగం, మనజిల్లా ఉద్యమమునకు సంబంధించి వ్రాయబడియున్నది. జిల్లాలో జరిగిన స్వాతంత్ర్య పోరాటము, జాతీయ ఉద్యమమునకు ముడిపడినదిగనుక గ్రంథముపేరు జాతీయస్థాయిలో పెట్టబడి వుండవచ్చు.

గ్రంథము ఆంగ్లభాషలో రచియింపబడినది. చక్కనిభాష, క్రమానుసారంగా చారిత్రాత్మక సంఘటనలు స్పష్టముగా విశదీకరింపబడినవి.

స్థానిక ఉద్యమము, వివిధ రంగాలలో జాతీయ పోరాటమునకు, మద్దతు పలికిన తీరు, నాయకుల పాత్ర కూలంకష విపులముగానే వ్రాయబడినవి. నాటి స్థానిక నాయకులు నాకు చాలామంది పరిచయస్తులు. నా విద్యార్థి దశ స్వర్గీయ వెన్నెలగంటి రాఘవయ్యగారి ఇంట కొంతకాలం జరిగినందున, అనాటి స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న స్థానిక నాయకులతో పరిచయ మేర్పడినది. అందువలన, రచయిత్రి ఉద్యమ పరిశీలన నాయకుల పాత్ర వివరించిన విధానము చక్కగా చిత్రీకరించినదని చెప్పగల్గుతున్నాను.

ఈ గ్రంథము ఆరు అధ్యాయములుగా విభజింపబడినది. 1 జిల్లా వ్యాప్తముగా జాతీయ జాగృతి 2 సహాయ నిరాకరణోద్యమము 3 1923 సంవత్సరము నుండి 1929 సంవత్సరం వరకు, జిల్లా జాతీయ ఉద్యమ ప్రసిద్ధి 4 ఉప్పు సత్యాగ్రహము - శాసనోల్లంఘన ఉద్యమాలు 5 1935 సంవత్సరం భారత ప్రభుత్వ చట్టము నుండి 1947 సం. భారత స్వాతంత్ర్య చట్టము వరకు 6 పరిశీలన సమాప్తి.

జాతీయ ఉద్యమంలో 1919 సం॥ ఒక ఎల్లరాయి. అంతవరకు స్వాతంత్ర్య పోరాటం తీవ్రరూపం దాల్చలేదు. మహాత్మాగాంధీ 1919 సం॥లో దేశరాజకీయాలలో ప్రవేశించి, 1947 సం॥ దేశ స్వాతంత్ర్యము వచ్చేటంత వరకు, ఆయన ఉద్యమములు చేపట్టి జాతిని ఒక త్రాటిపై నడిపిన మహానాయకుడు. గ్రంథ...

ఉద్యమములు క్రమరూపములో, ఆయా అధ్యాయములలో చక్కగా ముక్తసరిగా, సరళమైన భాషలో విపులీకరించారు.

జిల్లా స్వాతంత్ర్యోద్యమ కాలమునందు విద్యారంగము, గ్రంథాలయఉద్యమములో, జాతీయ పత్రికలలో, వాటిని స్థాపించిన స్థానికనాయకులు-వారిఆశయాలు, జాతీయదృక్పథమునకు అనుగుణముగా, గాంధీగారి పిలుపుమేరకు, కుల, మత, వర్గభేదములు లేక, స్థానికనాయకులుచేసిన త్యాగములు, చక్కగావ్రాయబడినవి. నాటి విద్యా విధానమునకు తృప్తిపడక, నారాయణశెట్టి గారు వి. ఎ. 1875 సం॥లో హిందు ప్రాంతీయస్కూలు స్థాపించి తరువాత నేటి వి. ఆర్. స్కూలుగా మారిన చరిత్ర చక్కగా గ్రంథకర్త వ్రాసినారు. గ్రంథాలయ ఉద్యమము శ్రీమతి పొణకా కనకమ్మ గారు ''సుజనరంజని సమాజము-వివేకానంద లైబ్రరి'' పొట్లపూడిలో 1916సం॥ అనేకమంది త్యాగమూర్తుల సహాయముతో స్థాపించడం; దంపూరు నరసయ్యగారి తొలి వార్తాపత్రిక ''నెల్లూరు పయనీరు'' ప్రచురించేయడం తరువాత వెలువడిన వార్తాపత్రికల చరిత్ర సంగ్రహముగా వ్రాసినారు. ఈ కార్యక్రమములన్ని ''జాతీయ జాగృతి'' దృష్టిలోవుంచుకొని ప్రారంభింపబడిన ఉద్యమాలు. 1921 సం॥ ఏప్రెలు 7వ తారీఖున గాంధీగారు స్టోన్‌హౌస్‌పేటలో ''తిలక్ జాతీయ విద్యాలయం'' మున్ను; 1928సం॥ శ్రీమతి కనకమ్మగారు ''కస్తూరిదేవి గర్ల్సు స్కూలు'' స్థాపించుట; తరువాత ఆ పాఠశాల ఆర్థికంగా మూయబడుట, శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారి సహాయ సంపత్తితో 1944 జూన్ 17వ. పునరుద్ధరింపబడుట, గ్రంథకర్త నెల్లూరు జిల్లా పౌరులకు జ్ఞప్తి చేసినారు. ఈనాటి వి ఆర్ స్కూల్, కస్తూరిబా గర్ల్సు స్కూలు; 1930సం॥నెల్లూరు వెంకటరామా నాయుడుగారు స్థాపించిన ''జమీన్‌రైతు'' వారపత్రిక, మన స్థానిక స్వాతంత్ర్య నాయకుల జాతీయతకు, త్యాగములకు నిదర్శనములు.

1921 సం॥ గాంధీజీ నెల్లూరు రావడం జరిగింది. 1921-1922 సంవత్సరములలో విదేశీవస్త్ర బహిష్కరణ, మద్యపాన నిషేధ ఉద్యమము, ఖద్దరు వస్త్రధారణ, జాతీయ పాఠశాల నిర్మాణము, న్యాయస్థానముల బహిష్కరణ, ఎన్నికల బహి...

—తరువాయి 9వ పేజీలో

గ్రంథ సమీక్ష
రచయిత్రి
శ్రీమతి ఎస్. గిరిజ
వెల : రు. 300 లు
ప్రతులకు :
డిస్కవరి పబ్లిషింగ్ హౌస్
4594/9, దర్యాగంజ్
న్యూఢిల్లీ 110 002
సమీక్షకుడు :
మద్దాలి మల్లికార్జునరావు

కోళ్ళు చేపల పెంపకందార్లకు

ఇకనుండి మీకు కావలసిన DOB మరియు DOC ఇతర ప్రదేశాలనుండి దిగుమతి చేసుకోవాల్సిన అవసరంలేదు !

అతితక్కువ ధర అత్యధిక నాణ్యతగల ఎక్స్‌పెల్లర్ క్వాలిటీ

DOB నూనెతీసిన తవుడు

DOC నూనెతీసిన వేరుశెనగ చెక్క

మా ఫ్యాక్టరీలో ఉత్పత్తి చేయబడి అందుబాటైన ధరలకు నేరుగా రైతులకు లభించును. ఇతర వివరాలకు సంప్రదించండి.

శ్రీ శక్తి అగ్రో ఆయిల్స్ ప్రై.లి.
పొద్దలపాళెం-వరసింహస్వామికొండ రోడ్
నెల్లూరు-4 ఫోన్ : 7405, 6291, 2079

Our Bankers are State Bank of India

నెల్లూరు చుట్టుపట్లు
విమర్శకుడు

జనార్దనరెడ్డి

వ్యవసాయ మంత్రి శ్రీ ఎన్. జనార్దన రెడ్డి నిన్న (3 తేది) మద్రాసులో విచ్చేసి ఓబులరెడ్డి జమా 3 పెళ్ళి చూసుకుని రాత్రికి నెల్లూరుకు వచ్చారు. ఈరోజు (4 తేది) ముత్తుకూరు మండలంలో పర్యటిస్తున్నారు; 5 తేది గూడూరు నియోజకవర్గ పర్యటనం, 6 తేది జరూరి, నాయుడుపేట, తడ వద్దరా; 7 తేది నెల్లూరు; ఇండ్లేరులో తేజంపాలెం రోడ్డుకు శంకుస్థాపన, వెంకటగిరి, రాత్రికి వాకాడుమీదుగా మద్రాసు; 8 తేది అక్కడినుంచి వాయుమార్గాన హైదరాబాదు

రవీంద్ర జయంతి

విశ్వకవి రవీంద్రనాథ్ టాగూర్ జయంతి సభ, వర్ధమాన సమాజా ధ్వర్యంలో 9 తేది టౌన్‌హాలులో జరుగుతుంది. డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి గారధ్యక్షతవహిస్తారు. విద్యానగర్ సంస్కృత కాలేజి లెక్చరర్ శ్రీ పి. నాదక్ 'రవీంద్రుడు-భారతీయత'అనే అంశంపై ప్రసంగింపి, న్యాయవాది శ్రీ పి. వి. రమణారెడ్డి అందించే సన్మానం స్వీకరిస్తారు.

అందర్నీ రమ్మంటున్నారు శ్రీ రమణారెడ్డిగారు!

దేగా ఫర్స్ట్ బర్త్ డే!

జిల్లా ప్రజా పరిషత్ ఛైర్మన్‌గా శ్రీ దేగా వాంసిపాలరెడ్డి తన ఫస్ట్ బర్త్ డేని 2తేది జరుపుకున్నారు. అభిమానుల దరూ ఆయనకు పులమాలలు. పండ్లు తెచ్చిస్తే. ఆయన మాత్రం పత్రికలవారిని ఇమ్మంటి విందు చేశారు.

తాను కాంగ్రెసులో చేరిపోతున్నానని ఈ మధ్య పత్రికలలో వస్తున్న వార్తలు అన త్యమని, తెలుగుదేశం వదలిపెట్టి వెళ్లేది లేదని ఖచ్చితంగా చెప్పారాయన.

హైకోర్టు న్యాయమూర్తికి అల్లూరు సన్మానం

హైకోర్టు న్యాయమూర్తి శ్రీ పొణకా వెంకట్రామరెడ్డిని, అల్లూరు గ్రామస్తులు 27 తేది హార్దికంగా సన్మానించారు. వెంకట్రామరెడ్డి అల్లూరియుడే; స్కూలుచదువు అక్కడేచదివారు. తమ గ్రామస్తుడు అంత ఉన్నతస్థితికెదగడంతో అల్లూరియులు ఆ నందాన్ని సన్మానం ద్వారా వ్యక్తం చేసుకున్నారు.

సభలో ఎమ్మెల్యే శ్రీ కె. విష్ణువర్ధన రెడ్డి, మండలాధ్యక్షులు శ్రీ మేదవరపు రాధాకృష్ణారెడ్డి, శ్రీ వి. ఆదిశేషయ్య, కాలేజి ప్రిన్సిపల్ శ్రీ కృష్ణమూర్తి, సర్పంచ్ అశోకుమార్‌రెడ్డి, డాక్టర్ రామమూర్తి, సి. వెంకటసుబ్బారెడ్డిమాట్లాడారు

మునిసిపాలిటీకి 10 కొత్త ట్రాక్టర్లు

నెల్లూరుటౌనులో చెత్త చెదారం ఎత్తడానికి 15 లక్షల ఖర్చుతో 10 కొత్త ట్రాక్టర్లు కొనుగోలుచేయాలని మునిసిపల్ కౌన్సిల్ తీర్మానించింది స్టేట్ బ్యాంకులో వున్న ఫిక్సెడ్ డిపాజిట్లపై అప్పులు తీసుకొని ట్రాక్టర్లు కొంటారట

ఎప్పుడో చేయాల్సిన పనిఇది. సంవత్సరానికి ఐదారులక్షలు బాడుగ ట్రాక్టర్లకు చెల్లించేకంటే మునిసిపాలిటీ అదే డబ్బుతో స్వంత వాహనాలు సమకూర్చుకోవడం అన్నివిధాలా ఉత్తమం వానాకాలం మొదలయ్యేలోగా ఆ కొనుగోలు పూర్తయితే టౌను కలిసివస్తుంది.

రేషన్‌కార్డుల రద్దుకాదు-సర్వే మాత్రమే!

జిల్లాలో బోగస్ రేషన్‌కార్డులు రద్దు చేయమని ప్రభుత్వ ఉత్తర్వు ఏమీలేదని, సర్వే జరపమనిమాత్రమే చెప్పారని-కలెక్టర్ శ్రీ కె రాజు తెలియజేశారు. 1 తేది ఉదయం ఆయన ప్రెస్‌కాన్ఫరెన్సు పెట్టి జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఐ ఆర్ డి పి క్రింద 9671 మందికి 7 కోట్లా 69 లక్షలిస్తారు ఇందులో 2.27 కోట్లు సబ్సిడీ. తతిమాది అప్పు. మొత్తంలో 25 శాతం తీరప్రాంతం మత్స్యకారులకు ఇవ్వాలని నిర్ణయించారు.

ఎస్. సి యాక్షన్ ప్లాన్ క్రింద 7650 మందికి 5 కోట్లా 32 లక్షలిస్తారు. అధిక భాగం భూమి అభివృద్ధి కార్యక్రమాలకే ప్రాధాన్యతనిస్తున్నారు అల్పాదాయంకు గల ప్రజలకు చేపల చెరువులు మొదలైన భూమి కొనివ్వాలని ఆలోచిస్తున్నారు. సహకార సమష్టి వ్యవసాయ క్షేత్రాల అభివృద్ధికి 4 కోట్లు ఖర్చుచేస్తారు.

స్వయం ఉపాధి పథకం క్రింద 300 మందికి పరిశ్రమలు పెట్టుకునేందుకు 60 వేల వంతున మార్జిన్‌మనీ ఇవ్వబోతారు. రెండున్నర లక్షల పక్కా ఇళ్ళనిర్మాణానికి అప్పులిస్తారు జీవనధార పథకం క్రింద కోటి 50 లక్షలతో 750 బావులు త్రవ్వుతారు. ఇప్పటికే త్రవ్విన 1200 బావులకు మోటార్లు, ఆయిలింజన్లు, పైర్లు పెట్టుకోను ఎరువులు వగైరాలు ఇస్తారు జవహర్ రోజ్‌గార్ క్రింద 7 కోట్ల 8 లక్షలు వస్తుందట ఈ ఏడాది జిల్లాకు. పాఠశాలలు జనాభా ప్రాతిపదికగా నిరుపేద గ్రామాలకు కేటాయిస్తారట. యూనివర్సల్ ఇమ్యునైజేషన్ క్రింద ఈ ఏడాది ఆంతానికి జిల్లాలో నూటికినూరు శాతం పిల్లలు, నూటికి 80 శాతం గర్భిణీ స్త్రీలకు టీకాలు వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కరువు పనుల క్రింద రెండు కోట్లు ఖర్చు చేస్తారు.

సినిమాహాల్లో హత్య

స్టోన్‌హౌస్‌పేటలోని విజయలక్ష్మి థియేటర్‌లో 2 తేది ఉదయం రామయ్య (34) అనే యువకుణ్ణి దారుణంగాపొడిచి చంపారు. రామయ్య ఇదివరకు సరాబుపేటలో జరిగిన శేఖర్ హత్యకేసులో ప్రధాననిందితుడు. అది మనసులో పెట్టుకొని, తన అనుచరులతో కలిసి సినిమాచూస్తున్న అతడిపై శేఖర్ సోదరుడొకడు, మరి ముగ్గురు కలిసి దాడి చేసి, కత్తులతో పొడిచిచంపారట ముందుగా సీట్‌లోనే పొడిచి, పారిపోబోతుంటే వెంబడించి, మరిన్ని పోట్లు పొడిచి, చచ్చిందీ లేనిదీ ధృవపరచుకొని పోయారట ఆ రాక్షసులు

నీటిమట్టం

కనిగిరి రిజర్వాయరు	20 . 7 అ.
సర్వేపల్లి ,,	8 . 6 అ.
నెల్లూరు చెరువు	15 . 3 అ.

నెల్లూరు బజారు

మొలగొలుకు

9672 (పాతవి) పుట్టి	2060.00
,, (కొత్తవి) 1500 నుండి	1600.00
9674 (పాతవి)	2800.00
ఐ. ఆర్. 20 (కొత్తవి)	1625.00
ఐ ఆర్. 64 ,,	1750.00

★

కావలెను

నెల్లూరు, గూడూరు, నాయుడుపేట, సూళ్ళూరుపేట, వెంకటగిరి, ఆత్మకూరు, వింజమూరు, బుచ్చిరెడ్డిపాలెం, కావలి, కోవూరులలో మా సంస్థ తరుపున పనిచేయుటకు ఏజెంట్లు మరియు గుమాస్తాలు కావలెను. మంచి జీతం, కమీషను ఇవ్వబడును వెంటనే సంప్రదించండి. లోకల్‌గా మంచి పరిచయాలు, సెక్యూరిటీ ఇవ్వగలవారు కావలెను.

శ్రీలక్ష్మి ఎంటర్ ప్రైజెస్

ఫర్నిచర్ అండ్ ఎలక్ట్రానిక్స్,

N S. C. Bose Road, Nellore-1,

B.Ed కామన్ ఎంట్రన్స్ పరీక్షకు
ఉత్తమ కోచింగ్

శ్రీరామా B,Ed/M.Ed. కోచింగ్ ఇన్‌స్టిట్యూట్

17/252 తిప్పరాజువారివీధి, నెల్లూరు-1

10-5-90 తేది నుండి ప్రారంభము

అనుభవజ్ఞులగు అధ్యాపకులచే 45 రోజులు శిక్షణ. పూర్తి మెటీరియల్.

ప్రతిసారం బెస్టు. 80-90 శాతము రిజల్ట్సు సాధించిన సంస్థ

పర్సనల్ కోచింగ్ రు. 600/- పోస్టల్ కోచింగ్ రూ. 400/

మెటీరియల్ మాత్రము రూ 300/-

బోర్డింగు, లాడ్జింగ్ వసతి వారివారి ఖర్చులపై ఏర్పాటుకు ప్రయత్నించబడును

బి.రామసుబ్బయ్య,

ప్రిన్సిపాల్

జవహర్ భారతి కావలి, గూడూరు, చిత్తూరు, వెంకటగిరి డిగ్రీ కళాశాలల్లో ప్రిన్స్‌పాల్‌గా పనిచేసిన విద్యావేత్త

Y. V. Chalapathi Rao గారి ఆధ్వర్యంలో

Rao's Academics

Residential College and School

వెంగళరావునగర్ కావలి, నెల్లూరుజిల్లా ఫోన్ : 417

ప్రతి విద్యార్థి జీవితంలో అతిముఖ్యమైన పరీక్షలకు ఉత్తమస్థాయిలో బోధన జరిపి, వారి విజ్ఞాన పరిధిని పెంచాలనే ధ్యేయంతో మా సంస్థలో **Intermediate** లోపాటు IX, X (Pre SSC, SSC,) క్లాసులు జతచేశాము.

జూనియర్, సీనియర్ ఇంటరు మరియు **IX, X** క్లాసులకు అడ్మిషన్లు జరుగుచున్నవి.

ఇంగ్లీషు మరియు తెలుగు మీడియం

హాస్టలు వసతి కలదు. 10 రూ. యం. ఓ. పంపి ప్రాస్పెక్టస్ పొందవచ్చును.

DIRECTOR.

సేల్స్ రిప్రజెంటేటివ్స్ కావలెను

